25.04_Thur-Tharanam 1-8.qxd 4/24/2024 9:06 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**గురువారం** ఏప్రిల్ 25 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువు చైత్ర మాసం - బహళ పక్షం
తిథి:విదియ పూర్తివారం:గురువారం(బృహస్పతివాసరే )
నక్షత్రం:విశాఖ రా1.17 వరకుయోగం:వ్యతీపాతం తె4.00 వరకుకరణం:తైతుల సా6.00 వరకు
తదుపరి గరజి తె5.33 వరకువర్జ్యం:ఉ5.44 - 7.26 మరల తె5.27నుండిదుర్ముహూర్తము:ఉ9.52 - 10.42 మరల మ2.52 - 3.42అమృతకాలం:మ3.55 - 5.37
రాహుకాలం:ఉ10.30 - 2.00యమగండ/కేతుకాలంబీఉ 6.00 - 7.30సూర్యరాశి:మేషంఎచంద్రరాశి:తుల
సూర్యోదయం:5.42 ఎం సూర్యాస్తమయం:6.13
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 200 వైఎస్ఆర్/కడప గురువారం 25 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 200 YSR/KADAPA Thursday, 25 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## తెలంగాణలో మోదీ ఎన్నికల ప్రచారం.

### . ఐటీ ఉద్యోగులతో భేటీ

హైదరాబాద్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)తెలంగాణలో మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంపై ఫుల్ ఫోకస్ పెట్టింది.ఇందులో భాగంగానే ప్రధాని మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ సీనియర్ నేతలు తెలంగాణకు రానున్నారు. కాగా, ప్రధాని మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ ఈ నెల 30, వచ్చే నెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేస్తున్న సభల్లో మోదీ ప్రసంగించనున్నారు. కొన్ని జిల్లాలను కలిపే విధంగా సభలను ప్లాన్ చేశారు స్థానిక బీజేపీ నేతలు. ఇక, ఈనెల 30న జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆందోల్ నియోజకవర్గంలో బీజేపీ సభకు ఉండనుంది. ఈ సభకు మోదీ హాజరుకానున్నారు. అలాగే, అదే రోజున సాయంత్రం మోదీ.. ఐటీ ఉద్యోగులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమావేశం కానున్నారు. ఇక, మే మూడో తేదీన వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఒక సభ, భువనగిరి, నల్లగొండ పార్లమెంట్‌లను కలుపుతూ



మరో సభలో మోదీ పాల్గొంటారు. మరోవైపు.. మే నాలుగో తేదీన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నారాయణపేటలో, చేవేళ్ల పార్లమెంట్‌లో వికారాబాద్ సభల్లో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు.

## సీఎం జగన్ నామినేషన్



తాడేపల్లి/వైఎస్సార్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)మొదట సిద్ధం సభలు. ఆ తర్వాత మేమంతా సిద్ధం పేరిట రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర. అది ముగిసే దశకు.. మూడో విడతలో బహిరంగ సభలు..మొత్తంగా వైఎస్సార్సీపీలో ఫుల్ జోష్ కొనసాగుతోంది. పైగా మునుపెన్నడూ లేనంతంగా పొలిటికల్ ర్యాంప్ వాక్‌తో.. అదీ ఎన్నికల వేళ సరికొత్త ట్రెండ్ సెట్ చేశారు సీఎం జగన్. ఇప్పుడు నామినేషన్ వేసేందుకు సిద్ధం అయ్యారాయన.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేపు(గురువారం) కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం జగన్ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. రేపు ఉదయం గన్నవరం నుంచి బయలుదేరి సీఎం జగన్.. ఉదయం 11 గంటల ప్రాంతంలో నామినేషన్ దాఖలు చేస్తారు. అంతకుముందు.. పులివెందులలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తారు.

## సుప్రీం సీరియస్.. మరోసారి పతంజలి బహిరంగ క్షమాపణలు

ఇంటర్నెట్ డెస్క్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ బుధవారం మరోసారి వార్తా పత్రికల్లో బహిరంగ క్షమాపణలు తెలియజేశారు.వీరు ఇలా పేపర్లలో క్షమాపణ ప్రకటన ఇవ్వడం రెండు రోజుల్లో ఇది రెండోసారి. సైజు విషయంలో సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో క్రితం రోజుతో పోలిస్తే మరింత పెద్ద పరిమాణంలో క్షమాపణల ప్రకటనలు ఇచ్చింది.తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని పతంజలి గ్రూప్ నిన్న సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ దేశవ్యాప్తంగా 67 పత్రికల్లో ఆ ప్రకటనలు ఇచ్చామని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "క్షమాపణలను ప్రముఖంగా ప్రచురించారా? గతంలో మీ ఉత్పత్తుల ప్రకటనలో ఉపయోగించిన ఫాంట్ సైజునే వాడారా? అంతే పరిమాణంలో క్షమాపణలను ప్రచురించారా?' అని ప్రశ్నించారు. దీంతో బహిరంగ క్షమాపణలను పెద్ద సైజులో మరోసారి ప్రచురిస్తామని రోహత్గీ విన్నవించారు. ఈ నేపథ్యంలోనే నేడు మరోసారి వార్తాపత్రికల్లో క్షమాపణలు తెలియజేశారు.ఈ కేసులో తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 30వ తేదీకి వాయిదా వేసింది. పతంజలి కోర్టు ధిక్కార అంశాన్నీ అప్పుడే విచారిస్తామని పేర్కొంది. పత్రికల్లో వచ్చిన బహిరంగ క్షమాపణల ప్రకటనల వివరాలను రెండు రోజుల్లోగా కోర్టుకు సమర్పించాలని, వాటి ప్రతులనూ పిటిషనర్లకు అందజేయాలని ఆదేశించింది.ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం



చేస్తున్నారంటూ పతంజలి ()పై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టు )లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. దీంతో ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. కానీ, వాటిని ఉల్లంఘించడంతో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ఇప్పటికే రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణ పలుమార్లు కోర్టుకు బేషరతు క్షమాపణలు చెప్పారు. కోర్టు వాటిని అంగీకరించకపోగా.. చర్యలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది.

## బిలియనీర్ దోస్తులకు ప్రధాని 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారు:

### రాహుల్ గాంధీ



ఢిల్లీ: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)బిలియనీర్ మిత్రులకు ప్రధాని మోదీ సుమారు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ నేరానికి పాల్పడిన ప్రధాని మోదీని ఈ దేశం ఎన్నటికీ క్షమించదు అని ఆయన అన్నారు.తన ఎక్స్ అకౌంట్‌లో ఇవాళ హిందీలో ఈ విషయాన్ని పోస్టు చేశారు. 16 లక్షల కోట్ల మొత్తాన్ని భారతీయుల బాధలను తీర్చేందుకు వాడేవాళ్లమన్నారు. కానీ అదానీ లాంటి వాళ్లను ఆ డబ్బును ఖర్చు చేసినట్లు ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ తన సంపన్న మిత్రుల కోసం 16 లక్షల కోట్ల రుణాన్ని రద్దు చేశారని, అంత మొత్తం డబ్బుతో 16 కోట్ల యువతకు ఉద్యోగం కల్పించేవాళ్లమని రాహుల్ అన్నారు. ప్రతి ఏడాది ఆ 16 కోట్ల మంది ఉద్యోగులకు లక్ష ఇచ్చేవాళ్లమన్నారు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాది లక్ష ఇవ్వడం వల్ల వాళ్ల జీవితాలు మారేవన్నారు. 10 కోట్ల మంది రైతులను రుణాలను రద్దు చేస్తే .. లెక్కపెట్టలేనన్ని సంఖ్యలో ఆత్మహత్యలను ఆపేవాళ్లమన్నారు. సుమారు 20 ఏళ్ల పాటు దాదాపు రూ.400కే గ్యాస్ సిలిండర్లను యావత్ దేశానికి అందించనున్నట్లు తెలిపారు. భారతీయ ఆర్మీకి చెందిన మూడేళ్ల ఖర్చును ఆ డబ్బుతో తీర్చేవాళ్లమన్నారు. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల ప్రజలకు గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్యను అందించవచ్చునని తెలిపారు.

## ఇరాన్‌తో ఒప్పందాలా జాగ్రత్త...!

### పాక్‌కు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకునే యోచనలో ఉన్న దేశాలు పునరాలోచించుకోవాలని అగ్రరాజ్యం అమెరికా సూచించింది.లేనిపక్షంలో ఆంక్షలు తప్పవని మంగళవారం హెచ్చరించింది. పాకిస్థాన్‌ను () ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.పాక్ పర్యటనలో ఉన్న ఇరాన్ () అధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్ సోమవారం చర్చలు జరిపారు. వారి సమక్షంలో ఎనిమిది ఒప్పంద పత్రాలపై ఇరుదేశాల ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 1,000 కోట్ల డాలర్లకు చేర్చాలనేది వీటిలో ఒకటి. పాక్‌లో ఎన్నికలు జరిగిన తర్వాత ఒక దేశాధినేత అక్కడ పర్యటించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి తాజా హెచ్చరికలు వెలువడ్డాయి.అమెరికా వర్సిటీల్లో గాజా అలజడిమరోవైపు పాకిస్థాన్ () బాలిస్టిక్ క్షిపణుల కార్యక్రమానికి సరఫరాదారులుగా ఉన్న సంస్థలపై అమెరికా గతవారం ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. వీటిలో చైనాకు చెందిన మూడు కంపెనీలు ఉన్నాయి. ఆయా సంస్థలు సామూహిక విధ్వంసక ఆయుధాలను వ్యాప్తి చేస్తున్నాయని.. అందుకే వాటిపై చర్యలు తప్పడం లేదని అగ్రరాజ్య విదేశాంగ అధికార ప్రతినిధుల్లో ఒకరైన వేదాంత్ పటేల్



వివరించారు. ఇవన్నీ బెలారస్, చైనా కేంద్రంగా పనిచేస్తున్నాయన్నారు. పాకిస్థాన్ బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమానికి ఇవి మద్దతునిస్తున్నట్లు స్పష్టంగా తేలిందని పేర్కొన్నారు.మరో కార్యక్రమంలో పెంటగాన్ మీడియా కార్యదర్శి ప్యాట్ రైడర్ మాట్లాడుతూ.. "పాక్‌తో అమెరికా సత్సంబంధాలు కొనసాగిస్తోంది. ఆ ప్రాంతంలో వారు మాకు కీలక భద్రతా భాగస్వామి" అని వ్యాఖ్యానించడం గమనార్హం.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు.. బాలికలదే పైచేయి



హైదరాబాద్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు.ప్రథమ సంవత్సరంలో 60.01శాతం, ద్వితీయ సంవత్సరంలో 64.19 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫస్టియర్‌లో 2.87లక్షల మంది, సెకండియర్‌లో 3.22లక్షల మంది విద్యార్థులు పాసయ్యారు.ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఫస్టియర్‌లో 68.35 శాతం బాలికలు, 51.5 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 72.53 శాతం బాలికలు, 56.1 శాతం బాలురు పాసయ్యారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో.. మేడ్చల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. సెకండియర్‌లో ములుగు మొదటి స్థానంలో.. మేడ్చల్ ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి.

## ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా మెట్రో అదనపు సర్వీసులు

హైదరాబాద్: ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 25న జరుగనున్న ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా మెట్రో అదనపు సర్వీసులు నడపనున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నగరంలోని మూడు కారిడార్‌లలో ఆఖరి మెట్రో సర్వీసులు గురువారం రాత్రి 12.15 గంటలకు బయలుదేరి తెల్లవారుజామున 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయి. ఉప్పల్, స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రం ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు తెరిచి ఉంచుతారు. మిగతా స్టేషన్లలో కేవలం నిష్క్రమణ ద్వారాలు మాత్రమే తెరిచి ఉంటాయి. 60 అదనపు బస్సులు.... ఐపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చే క్రికెట్ అభిమానుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి గురువారం ఉప్పల్ స్టేడియం వరకు 60 బస్సులను అదనంగా నడుపనున్నట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.అర్ధరాత్రి వరకు ఈ బస్సులు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులను ఏర్పాటు చేయనున్నారు.



# ఆదరించండి అభివృద్ధి చేస్తా

## అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి సుబ్బమ్మ



సిద్ధవటం ఏప్రిల్24(తరణం విలేఖరి) సిద్ధవటం మండలం ఉప్పరపల్లి, మొహిద్దిన్ సాహెబ్ పల్లె, ముమ్మడి గుంటపల్లిగ్రామాల్లోమంగళవారం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ సింహం గుర్తుకు ఓట్లు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఆయా గ్రామస్తులు బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్ధవటం మండలం మాచుపల్లి ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని, నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ కి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తారని సిద్ధవటం బద్వేల్ ప్రధాన రహదారిలో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ తొలగించేందుకు కృషి చేస్తారని అన్నమయ్య డ్యాం బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు సిద్ధవటం మండలంలో బ్రహ్మాండమైన స్పందన ఉందని పేద బలహీన వర్గాలకు చెందిన వారు వైకాపా,తెలుగుదేశం పార్టీపై పల్లె ప్రాంతాల్లో ప్రజలు విసిగిపోయారని సుబ్బమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఒంగోలు టిడిపిలోకి వెల్లువెత్తిన వలసల ప్రవాహం

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు రావూరి బుజ్జి, షేక్ బాచి ,తోటకూర వెంకట్రావు, మరియు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సోఫియా



ఒంగోలు ఏప్రిల్ 24 (తరణం బ్యూరో) నగరంలోని బాలాజీ తిరుపతిరావు ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో వైసీపీ ముఖ్య నాయకులు రావూరి బుజ్జి, షేక్ బాచి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సోఫియా, వీరి అనుచరులు , కుటుంబ సభ్యులు 200 మంది టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది. మరియు రంగా భవన్ నందు జరిగిన కార్యక్రమంలో నగరానికి చెందిన వైసీపీ నాయకులు తోటకూర వెంకట్రావు, దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది.వీరి తో 75 మంది సభ్యులు వైసీపీని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది.ఈ కార్యక్రమంలో యోగయ్య యాదవ్, కాపు నాయకులు, టీడీపీ ,జనసేన,బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఒంగోలు ఎంపీ అభ్యర్థిత్వానికి నామినేషన్ వేసిన రాయపాటి జగదీష్




ఒంగోలు ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)విద్యార్థి యువజన సంఘాల సమైక్యాంధ్ర ఉద్యమ నేత రాయపాటి జగదీష్ ఒంగోలులో తన నివాసం నుంచి విద్యార్థులతో, ఒంగోలు శర్మ కాలేజీ దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి జగదీష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ అంబేద్కర్ గారికి నివాళులర్పించి, ఒంగోలు పార్లమెంట్ ఆర్వో కలెక్టర్ దినేష్ కుమార్ గారికి నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. రాయపాటి జగదీష్ మాట్లాడుతూ సమాజం మార్పు కోరుకుంటుందని విద్యార్థి యువత ఒక్కసారి ఆలోచించి ప్రకాశం జిల్లా అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానన్నారు . ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో 10 సంవత్సరాలు కొనసాగించే విధంగా పార్లమెంట్లో మాట్లాడాలన్నా , ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాల గురించి పార్లమెంట్లో తన గళం వినిపిస్తానని తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓపిఎస్ అమలు చేసి సిపిఎస్ రద్దు చేయాలని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు పోరాటం చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు జిల్లా అధ్యక్షులు పిడతల కరుణాకర్, నగర అధ్యక్షుడు శ్రీకృష్ణ ,నాగరాజ్ ,రాము, సూర్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం



సిద్ధవటం ఏప్రిల్ 24(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం దిగువపేట లో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రథమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యంఈఓ శంకరయ్య,విధాత ఫౌండేషన్ డైరెక్టర్ జి వినోద్, ప్రత్యేక అతిథి గంగరాజు హాజరయ్యారు. యంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఈ పాఠశాలనందు చాలా మంచి నడవడికతో విద్యను అభ్యసిస్తున్నారని అలాగే ఈ పాఠశాల దినదిన అభివృద్ధి చెందుతుందని విద్యార్థులు అందరూ కూడా మన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులు చదవాలని దేశానికి సేవ చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ శ్రీరామ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ పాఠశాల నందు ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర కోచింగ్ సెంటర్ విద్యార్థులు వరుసగా రెండవ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు గత సంవత్సరం ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ప్రస్తుత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బైపిసి విద్యార్థులు జి హరిత,ఏ మహిమ జ్యోతి 440 మార్కులు గాను 424, 418 మార్కులు సాధించి ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చారన్నారు.ఈ పదవ తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు శంకరయ్య చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. అలాగే ఈ అకాడమిక్ సంవత్సరం నుంచి ఈ పాఠశాలలో నర్సరీ నుండి 8వ తరగతి వరకు ఒలంపియాడ్, ఐఐటి, యన్సిసి,నవోదయ, గురుకుల ప్రవేశ పరీక్షలలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు స్పోకెన్ ఇంగ్లీష్ , యోగ, కరాటేలలో అర్హత గల వి ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని విద్యార్థులకు మంచి విద్యను అందిస్తామని పాఠశాల హెడ్మాస్టర్ శ్రీవాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి శ్రీరామ్ కిరణ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సుదర్శన్,, శివకుమారి, సువర్ణ, రాణి, శారద, సుమతి, సౌందర్య, వరలక్ష్మి, కరి మునిసా, లక్ష్మి విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొదటి పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

# పదవ తరగతి ఫలితాల్లో వికసించిన గ్రామీణ విద్యా కుసుమం.

## ప్రోత్సహిస్తే కార్పొరేట్ ఫలితాలకు తీసిపోమని సత్తా చాటిన విద్యార్థినులు.



మదనపల్లి ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్ద మండ్యం మండలం సిద్దవరం గ్రామం లో గల కస్తూర్బా గురుకుల పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 97.3 శాతం ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో మొదటి స్థానం లో నిలిచింది.సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్ద మండ్యం మండలం లో కడప అమృత సాయి 600 కు గాను 562 మార్కులు సాధించి మండలం లో నాలుగవ స్థానం లో నిలిచింది. 2023 - 24 విద్యా సంవత్సరం లో ప్రభుత్వ పాఠశాల ల్లో చవివిన గ్రామీణ రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థినులు పదవ తరగతి ఫలితాలు సాధించడం లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలచారు. ఇందుకు గ్రామీణ ప్రాంతం లో గల సిద్దవరం కెజిబివి లో చదివిన విద్యార్థినులు సాధించిన ఫలితాలే అద్దం పదు తున్నాయి. పెద్దమండ్యం మండలానికే కెజిబివి విద్యార్థినులు ఎం. రేణుక 600 కు 567, అమృత సాయి 600 కు 562 మార్కులు, ప్రసన్న కుమారి 551 మార్కులు సాధించి తల మానికంగా నిలచారు. ఈ సందర్భంగా కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉత్తమ పలితాలు సాధించిన వారిని, స్థానిక విద్యార్థి అమృత సాయి ని పుష్ప గుచ్చం తో సన్మానించి, ప్రోత్సహించిన విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తు లో ఉన్నత చదువులు చదివి ఉజ్వల భవిష్యత్తును అందు కోవాలని ఆకాంక్షించారు. మండలం లో సిద్దవరం కస్తూర్బా గురుకుల పాఠశాల స్థానాన్ని అగ్ర బాగాన నిలపడానికి సహకారం అందించిన ఉపాధ్యాయులకు, విద్యార్థినులకు సహకరించిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు చెప్పారు.

# విద్యుత్ సంస్థలోని డిప్యూటేషన్ లు - యుటిలైజేషన్ లు రద్దు చేయాలి

## -పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.




కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -24-(తరణం విలేఖరి)-విద్యుత్ సంస్థ (ఏ పి ఎస్ పి డి సి ఎల్ ) లోని డిప్యూటేషన్ లు, యుటిలైజేషన్ లను వెంటనే రద్దుచేసి ఎక్కడ పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చారో అక్కడే పనిచేసే విధానాన్ని అమలుపరచాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికలదృష్ట్యా జిల్లా ఎన్నికలకమిషన్ అధికారి అయిన కలెక్టర్ అన్నిడిపార్ట్మెంట్లలో డిప్యూటేషన్ లు,యుటిలైజేషన్లు రద్దుచేసి యధాస్థానంలో పనిచేయించాలని కలెక్టర్ గతంలో అధికారికంగా ఆదేశించారని అన్ని డిపార్ట్మెంట్లలో ఇది అమలవుతున్నప్పటికి ఉమ్మడి కడపజిల్లాలో విద్యుత్ సంస్థలోమాత్రం ఇది అమలకు నోచుకోవడం లేదన్నారు. అన్నిరంగాలకు భిన్నంగా విద్యుత్ సంస్థలో పైరవీలకు పెద్దపీట వేయడం ఇక్కడ ఆనవాయితీగా ఉన్నాదని, అదే ఆనవాయితీని ఇప్పటికికూడా కొనసాగిస్తున్నారని ఇది ఎన్నికల నియమ, నిబంధనలకు వ్యతిరేకమని వారన్నారు.వెంటనే విద్యుత్ సంస్థలోఉన్న డిప్యూటేషన్ లు, యుటిలైజేషన్ లు రద్దుచేయాలని లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగరనాయకుడు సురేంద్ర పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలను బయటికి ఒంటరిగా పంపవద్దు.

## ఆడపిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తం గా ఉండాలి.
## పిల్లలను పుస్తకాలు పురుగులుగా మార్చవద్దు.
## వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలి.
## పోర్ట్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ.



మదనపల్లి ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వేసవి సెలవుల్లో పిల్లలను బయటికి ఒంటరిగా పంప వద్దని పోర్ట్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అకతాయిల భారి నుండి ఆడపిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తం గా ఉండాలన్నారు. పిల్లలను పుస్తకాలు పురుగులుగా మార్చవద్దని, వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. పదవ తరగతి లో పిల్లలు పెయిల్ అయ్యారని, మార్కులు తక్కువ వచ్చాయిని నిరుత్సాహపరచకుండా వారిని వెన్నుతట్టి ముందుకెళ్ళేలా ధైర్యం చెప్పాలన్నారు. అంతే కాకుండా మారుతున్న కాలమాన పరిస్థితులపై తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ పక్కదారి పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. క్రీడలు ఆటపాటల పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు ఆలోచన విధానాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దితే సన్మార్గంలో కొనసాగుతారని, తల్లి దండ్రుల అభి ప్రాయాలను పిల్లలపై రుద్దడం సరికాదన్నారు. 2023 - 24 ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో అగ్రగామి గా నిలిచాయిని, కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడవద్దన్నారు.ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలలో మాత్రమే పిల్లలను చేర్పించాలని కోరారు.

25.04_Thur-Tharanam 1-8.qxd 4/24/2024 9:06 PM Page 3



# రాష్ట్రం బాగుపడాలంటే ఒక్కటే మార్గం...

**లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండాలి..**
**పరిశ్రమలు వస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు**
**జగన్మోహన్‌రెడ్డికి ఆ రెండూ తెలియవు..**
**.అనుభవం లేదు,,**
**మాజీ మంత్రి, నెల్లూరుసిటీ ఎమ్మెల్యే**
**అభ్యర్థి పొంగూరు నారాయణ**



నెల్లూరు ఏప్రిల్ 24(తరణం బ్యూరో )మనరాష్ట్రంబాగుపడాలంటే...అందుకు ఒక్కటే మార్గమని...లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉండాలని.. వ్యాపారస్తులందరూ ప్రశాంతమైన వ్యాపారాలు చేసుకోవాలని...మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా...ఆయన నెల్లూరు నగరం 6వ డివిజన్.. స్టోన్ హౌస్ పేట ఎంట్రన్స్...వుడ్ హౌస్ సంగం... ఆత్మకూరు బస్టాండ్ కాలువ పక్కన తదితర ప్రాంతాల్లో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ముందుగా నారాయణకి స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు, తెలుగు తమ్ముళ్లు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్‌లో పర్యటిస్తూ...మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈరోజు ఎన్నికల ప్రచారంలో...నాతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలందరూ పాల్గొన్నారన్నారు. ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని తెలిపారు. ఇందుకు కారణంగా 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులేనన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్, ఎండ్ టూ ఎండ్ రోడ్లు, బారా షహీద్ దర్గా, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, పార్కులు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. నిరుపేదల కోసం 43వేల టిడ్కో ఇళ్లు కట్టడం జరిగిందన్నారు. అదే విధంగా టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరులో ప్రశాంతమైన వాతావరణం ఉండేదని...వ్యాపారస్తులందరూ ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకునేవారని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం నేను, మాజీ సీఎం దేశ విదేశాలు తిరిగామని...వాళ్లని మా రాష్ట్రంలో ఇండస్ట్రీ పెట్టమని అడిగితే...వాళ్లు అడిగేది ఫస్ట్ మీ రాష్ట్రంలో వాతావరణం ఎలా ఉంటుంది...? ధర్నాలు, అరాచకాలు, దాడులు...ఇలా ఉంటాయా...లేక ప్రశాంతమైన వాతావరణం ఉ ంటుందా అని అడిగారన్నారు. రెండోది మీకు, కేంద్రానికి సంబంధాలు ఎలా ఉంటాయని అడిగారన్నారు. ముఖ్యంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే...వ్యాపారస్తులందరూ వ్యాపారాలు బాగా చేసుకోవాలన్నారు. వాళ్లు బాగా సంపాదించుకుంటే...ప్రభుత్వానికి అనేక రూపాల్లో ట్యాక్స్ లు చెల్లిస్తారన్నారు. దీంతో...ప్రభుత్వ ఖజానా నిండుతుందని...ఆ వచ్చిన డబ్బులతో కొంత భాగం అభివృద్ధి, మరి కొంత భాగం సంక్షేమానికి వినియోగించవచ్చని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డికి అనుభవం లేక...రాష్ట్రాభివృద్ధి ఎలా చేయాలో తెలియక వదిలేశారని ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్ బాగుండాలంటే...రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నారు. మీ అందరి సహకారంతో...తెలుగుదేశం ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని...రాగానే ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి అనేక పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకువస్తారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే... నెల్లూరులో యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేస్తానని...వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి...నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 29 వ తేది నుండి శాఖ గ్రంథాలయం లో వేసవి శిక్షణ తరగతులు.

**మదనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి.**



మదనపల్లి ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఈ నెల 29 వ తేది నుండి స్థానిక మదనపల్లి శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతాయని గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రతి యేటా గ్రంథాలయం నందు నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను ఈనెల 29 నుండి జూన్ 7వ తేది 2024 వరకు కొనసాగుతాయని, కావున ఈ అవకాశాన్ని పిల్లలు మరియు తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు ఈ సంవత్సరం కూడా గ్రంథాలయం నందు వేసవి శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ , మానవతా విలువలు, సంగీతం, యోగ, భరతనాట్యం, వయోలిన్ మరియు కథలు తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరిగే తరగతులకు తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రోత్సాహించి వేసవి శిక్షణకు పంపవలసినదిగా కోరారు. ఈ శిక్షణ తరగతులకు రావడానికి ఆసక్తి గల పిల్లలు తమ పేర్లు నమోదు చేసుకోవలసినదిగా ఆమె సూచించారు.

# మే1,వ తేదీ నుండి ఇంటి వద్ద పెన్షన్లు అందించాలి:

**కొణతాల వెంకటరావు**



(అనకాపల్లి.ఏప్రియల్24,తరణం ప్రతినిధి)వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు,ఒంటరి,మహిళలు,తదితరులకు మే ఒకటో తేదీ నుంచి ఇంటి వద్దనే పెన్షన్ల అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెలలో పెన్షన్లు సక్రమంగా ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని 31 మంది వృద్ధులు చనిపోవడానికి ప్రభుత్వ దుర్నీతి కారణమని జగన్ రెడ్డి రాజకీయ లబ్ధికోసం ఎంతటి దుర్మార్గానికైనా ఒడిగడతాడని దీనికి ప్రభుత్వం యంత్రాంగం సహకారం అందించడం వల్లే వృద్ధులు చనిపోవడానికి కారణమయ్యారని వారిపై శాఖపరమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని, నిమ్మకు నీరు ఎత్తినట్లు అధికారి యంత్రాంగం ఉందని వెంకటరావు మండిపడ్డారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరికల జారీ చేస్తుందని రానున్న రోజుల్లో మరింత ఎండలు పెరుగుతాయని వడగాల్పులు వేస్తాయని బయట తిరగవద్దు అని హెచ్చరికలు జారీ చేస్తున్న నేపధ్యంలో ఇప్పటికైనా కళ్ళు తెరిచి మే ఒకటవ తేదీన సచివాలయ సిబ్బంది చేత ఇంటి వద్దనే పెన్షన్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వెంకటరావుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 24(తరణం విలేఖరి) : మండలంలోని తెలుగు గంగ కాలనీకి చెందిన కీ.శే. రామలింగ నాయుడు, సుబ్బలక్షుమ్మ ల ఏకైక పుత్రుడు సారె సుధీర్ నాయుడు, సరస్వతి ల వివాహ మహోత్సవంలో మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మరియు మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ మండల నాయకులు ముడమాల పోలిరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, యస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి, సారె రామ నాయుడు, భూమిరెడ్డి చిన్న సుబ్బిరెడ్డి, వినోద్, సుధాకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైసీపీ ముఖ్య ఉద్దేశం



సిద్దవటం ఏఫ్రిల్ 24(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ప్రజాసంక్షేమమే వైసీపీ ముఖ్య ఉద్దేశమని, వైసిపి మండల ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు అకేపాటి సాయి భరత్ రెడ్డి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి లు అన్నారు.మండలకేంద్రమైన సిద్దవటంలో ఎగువపేట, బ్రాహ్మణ వీధి, ఆకుల వీధి, గాంధీ వీధిలో మంగళవారం వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలను వివరిస్తూ సిద్దవటం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు ఏకుల రాజేశ్వరి రెడ్డి, జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ఉప మండలాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, సీనియర్ నాయకులు టక్కోలు క్రిష్ణారెడ్డి, కో – ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్, వైసీపీ నాయకులు ఆలం గోపాలస్వామి, హిదాయతుల్లా, కనగాల నరసింహ రావు, సుబ్రహ్మణ్యం, షేక్. సలీం, మాజీ కో – ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి,

ఉమామహేశ్వర్ రెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, జ్యోతి లక్ష్మీరెడ్డి, కొంగా లక్ష్మీరెడ్డి, మాచనూరు సుబ్బారెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, ఆలం క్రిష్ణ చైతన్య, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, మండల పత్రా సంఘం కన్వీనర్ కాడె వెంకట రమణ, ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, కే.వి సుబ్బయ్య, కొత్తమద్ది ప్రదీప్ సాగర్, వంతాటిపల్లి జేసీఎస్ కన్వీనర్ పాల కొండారెడ్డి, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, షేక్. గౌస్, మందపల్లి విజయ్, బొగ్గిడి మల్లేశ్వర్ రెడ్డి, వలిచాన్, పాలకొండ్రాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలజ్ఞాని సేవలో సినీ నటుడు సుమన్



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 24(తరణం విలేఖరి) : కాలజ్ఞాని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామిని మరియు జగన్మాత ఈశ్వరీ దేవి అమ్మవారిని బుధవారం ప్రముఖ సినీ నటుడు సుమన్ దర్శించుకున్నారు. వీరికి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు బ్రహ్మంగారి మఠం దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి లు సాధారణంగా ఆహ్వానించి శాలువా కప్పి స్వామివారి, అమ్మవారి చరిత్ర పుస్తకాలను, తీర్థప్రసాదాలను అందించారు. పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి, ఈశ్వరీ దేవి అమ్మవారి మఠం మఠాధిపతి శ్రీ వీర శివ కుమార్ స్వామి స్వామివారి, అమ్మవారి యొక్క చరిత్రను నటుడు సుమన్ కు వివరించారు. వీరి వెంట శీలం నరసింహ గౌడ్, శీలం బాల గౌడ్, ఉమాపతి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి అభ్యర్థి నామినేషన్ కు పెద్ద ఎత్తున ప్రజలతో తరలి వచ్చిన తట్టి శ్రీనివాసులురెడ్డి.



మదనపల్లి ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలతో టొమోటో మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి తరలివచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుంచి వైఎస్ఆర్సిపి జెండాలు చేతబట్టి ప్రజలతో ప్రదర్శనగా బెంగళూరు బస్టాండుకు చేరుకున్నారు. అక్కడ నుండి చిత్తూరు బస్టాండ్ వరకు నిస్సార్ అహమ్మద్ కు మద్దతుగా ప్రదర్శన కొనసాగించారు. ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన డానికి ఈ నామినేషన్ ఘట్టానికి వచ్చిన జనమే నిదర్శనమని పేర్కొన్నారు. మదనపల్లి నియోజక వర్గంలోనూ వైఎస్ఆర్సిపి పార్టీ జెండా రెపరెపలాడు తుందని ధీమా వ్యక్తం చేశారు. నిస్సార్ అహమ్మద్ ఎమ్మెల్యే గా విజయం సాధించి, వైకాపా వరుస విజయాల పరం పర ను కొనసాగిస్తారన్నారు. కావున ప్రజలంతా ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వేమారెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, బాల గంగాధర్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో టిడిపి అభ్యర్థి నామినేషన్ ర్యాలీ దద్దరిల్లింది.

## నామినేషన్ దాఖలు చేసిన వెంకటగిరి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ




నెల్లూరు ఏప్రిల్ 24(తరణం బ్యూరో )వెంకటగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామక్రిష్ణ నామినేషన్ ఘట్టం ఘనంగా జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి నియోజక వర్గంనుండి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు విరివిగా తరలివచ్చారు. అభ్యర్థి కురుగొండ్ల రామక్రిష్ణ పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీ నడుమ విచిత్ర వేషధారణలు, బ్యాండ్ మేళాలు, బ్రముత్యాలతో కలిసి ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామ పత్రాలు అందజేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# మా అభిమాన హీరో మా ఇంటికి రావడం సంతోషిదాయకం



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 24(తరణం విలేఖరి) :మండల టౌన్ పరిధిలోని టీడీపీ నాయకులు శీలం నరసింహులు గౌడ్ వారి స్వగృహానికి సినీ నటుడు సుమన్ తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆనందం అవధులు దాటింది. తాము అభిమానించే హీరో తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. సినీ నటుడు సుమన్ రాకతో శీలం నరసింహులు గౌడ్ స్వగృహం సుమన్ అభిమానులతో సందడిగా మారింది.

# అట్టహాసంగా కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ నామినేషన్

## కూటమి గెలుపు ఖాయం: సీఎం రమేశ్



(అనకాపల్లి.ఏప్రియల్24, తరణం ప్రతినిధి)ఎన్నికల్లో కూటమి గెలుపు ఖాయమని ఎన్డియే కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు బుధవారం నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అరాచక పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, కేంద్రంలో ప్రధానిగా మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ 5ఏళ్ల కాలంలో అక్రమ కేసులు పెట్టి వేధించిన వారిని వదిలేది లేదన్నారు.

# నామ పత్రాలు అందజేత.

## చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర అభివృద్ధి..

## సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు ఏప్రిల్ 24(తరణం బ్యూరో )సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. వెంకటాచలంలోని రెవెన్యూ కార్యాలయంలో నామపత్రాలు అందజేసేందుకు నియోజక వర్గంలోని అన్నీ మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా తరలివచ్చారు. భారీ ర్యాలీతో సోమిరెడ్డి వెళ్ళి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామపత్రాలు అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ ఎంపి అభ్యర్థి వరప్రసాద్ రావు కూడా పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు.

## కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి.

మదనపల్లె ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలువరించిన పదవ తరగతి 2024 పరీక్షల ఫలితాల్లో మదనపల్లి పట్టణం, నీరుగట్టు వారి పల్లి నందు గల బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి, ప్రధానో పాధ్యాయురాలు మొరుంపల్లి రజినిలు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత పొంది 100 శాతం ఫలితాలు సాధించారన్నారు. ఇందులో 600 మార్కులకు గాను బి.దక్షిత 561, యు.రమ్య శ్రీ 559, కె.బిందు ప్రియ 556, ఎం.భవ్య 544 మార్కులు సాధించారని, అదేవిధంగా మొత్తం 14 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను పెంచారని కొనియాడారు. తమ పాఠశాలలో మధ్యతరగతి కుటుంబాలు, చేనేత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుతున్నా రన్నారు. సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం తమ ప్రత్యేకతన్నారు. ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అద్భుత ఫలితాలు సాధించడం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, ఉపాధ్యాయ బృందం కృషి దాగి ఉందన్నారు. గత 24 సంవత్సరాలుగా తమ పాఠశాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు



ధన్యవాదాలు తెలియ జేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.

# అట్టహాసంగా సాగిన భరత్ నామినేషన్

## రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం అందజేత

(అనకాపల్లి.ఏప్రియల్24, తరణం ప్రతినిధి)అనకాపల్లి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ నామినేషన్ పర్వానికి అడుగడుగున జన స్పందన కనిపించింది.ప్రతి జంక్షన్లోనూ జనం భరత్ ను ఆపి మద్దతు పలికారు.జేజేలు కొట్టారు.స్థానిక రింగ్ రోడ్ లోని వైసీపీ క్యాంప్ కార్యాలయం నుంచి నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయలుదేరిన భరత్ గాంధీనగరం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకోవడానికి మూడు గంటలకు పైగానే పట్టింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేల సంఖ్యలో భరత్ కు మద్దతు పలికేందుకు జనం తరలివచ్చారు.ముఖ్యంగా మధ్యాహ్నం ఎర్రటి ఎండలో ఆయన కోసం మెయిన్ రోడ్డు వెంట క్యూ కట్టి నిలిచి ఉండడం కనిపించింది.భరత్, భరత్ ఈ పేరు అనకాపల్లి పట్టణంలో బుధవారం మార్మోగింది.ఆయన నామినేషన్ కార్యక్రమం జన జాతరను తలపించింది.ఎక్కడ చూసినా వైసీపీ జెండాలు రెపరెపలాడుతూ కనిపించాయి,కథనోత్సాహంతో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ముందు కదిలారు.వీధులన్నీ జనసంద్రంలా కిక్కిరిసిపోయాయి.కార్యకర్తల ఉత్సాహం,అభిమానుల సంబరాలు,నాయకుల కోలాహలం మధ్య భరత్ నామినేషన్ ర్యాలీ అట్టహాసంగా సాగింది.కాగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం భరత్ కుమార్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదాలు,దీవెనలతో అనకాపల్లిలో వైసీపీ జెండా ఎగురవేసి సీఎం జగన్మోహన్



రెడ్డికి కానుకగా అందిస్తామన్నారు.అట్టహాసంగా సాగిన ర్యాలీలో ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి,భరత్ సతీమణి నివేదిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ర్యాలీలో ఏర్పాటుచేసిన వాళు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి సర్పంచి టిడిపి పార్టీలోకి చేరికలు

## 10 కుటుంబాలను టిడిపి కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించిన ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస నాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు



నెల్లూరు ఏప్రిల్ 24(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని తిప్పిరెడ్డిపల్లి



గ్రామంలో ఏ.ఎం.సి చైర్మన్ నోటి రమణారెడ్డి,సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్ణం శ్రీనివాసులు నాయుడు అధ్వర్యంలో వైకాపాకుచెందిన పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.తిప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచితో సహాపది కుటుంబాల వారు టిడిపిలో చేరడంతో వారికి రమణారెడ్డి, శ్రీనివాసులు నాయుడుతదితరులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీసభ్యుడు పోలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ క్రిష్ణ, తిరుపతి పార్లమెంట్ రైతుఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు, మండల మాజీ ఉపాధ్యక్షుడు సురేంద్ర,ప్రధానకార్యదర్శి రాజశేఖర్ రాజు, మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి,కేపీ రాజు,దశయ్యనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర నడుమ నిస్సార్ అహ్మద్ నామినేషన్.

## సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన.

మదనపల్లె ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :164 మదనపల్లి నియోజక వర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నిస్సార్ అహ్మద్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. జన జాతర నడుమ పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో కురవంక, పొన్నుటిపాళ్యం, చిప్పిలి నుండి యువత జై జగన్,జై మిథున్ రెడ్డి, జై నిస్సార్ అహ్మద్ అనే నినాదాల నడుమ భారీ ప్రదర్శనగా టౌన్ బ్యాంకు సర్కిల్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు వేలాదిగా తరలిరావడం వైకాపా విజయానికి సంకేతమన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో అద్భుతమైన పాలన అందించి దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు నేరుగా అందజేసిన ఏకైక నాయకుడని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే తలమానిక మన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తూ అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారని కొనియాడారు. రాజకీయంగా తన తండ్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారని కొనియాడారు. కావున మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



బ్రహ్మాండమైన మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ వి. మనూజా రెడ్డి, వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి, నూర్ అజాం, వైసిపి యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి, సాయి శేఖర్ రెడ్డి, నర్రీ బాబాయ్, పునీత్, ఆర్బికె చైర్మన్ కత్తి రాజు, ముబషీర్ అహ్మద్, ఇమ్రాన్, శ్రీధర్, మోహన్, భద్రారెడ్డి మరియు పెద్దఎత్తున యువత,ప్రజలు పాల్గొన్నారు.

25.04_Thur-Tharanam 1-8.qxd 4/24/2024 9:06 PM Page 5



# బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన..రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం అవినీతి రహిత పాలన, అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వం రావాలంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోదీ ప్రభుత్వం రావాలని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్, మొగులమ్మ బస్తి, పిజేఆర్ నగర్, గణేష్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, సిక్కుల బస్తీ, అంబేద్కర్ నగర్, జన్మభూమి కాలనీ, మహాత్మా గాంధీ నగర్ కాలనీలలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవీందర్రావు, మణిభూషణ్, నరేందర్ రెడ్డి, రామరాజు కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, కుమార్ యాదవ్, కేశవ్, స్రవంతిలతో కలిసి రవి కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెం టులో భారతీయ జనతా పార్టీకి అత్యధిక మెజార్టీ ఓట్లు రావడం తథ్యమని చెప్పారు. శేరిలింగంపల్లి నియోజకవ ర్గంలో కూడా అత్యధికంగా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వస్తాయని సర్వేల ఆధారంగా తెలుస్తుందని ఆయన ఆశాభా వం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రంజిత్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఒరగబెట్టింది ఏమీలేదని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు కొత్తగా గెలిపిస్తే ఏంచేస్తాడో చెప్పాలని రవికుమార్ డిమాండ్ చేశారు. ఆయనకు స్కాములు, స్కీములు తప్ప ప్రజలన్న అభివృద్ధి అన్న పట్టదని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ గెలవగానే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్లమెంటు అభ్యర్థి కోటలో పెద్ద ఎత్తున నిధులను రాబట్టు కొని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి చేపడుతామని చెప్పారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో కొండావిశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రవికుమార్ యాదవ్ స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను దసరవారీగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అందరూ ముక్తకంఠంతో గల్లీలో





ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోదీ రావాలని నినాదంతో బీజేపీకి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే అవినీతి రహిత పాలన అందించి అభివృద్ధి చేస్తామని రవికుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు నర్సింగ్ రావు, రాంరెడ్డి, సీతారామరాజు, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, రఘు, రమేష్, సురేష్, రాయల్ కృష్ణంరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్ రాయల్ రాజు, అమరేందర్, అనూష, సైదమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది.

## .కేంద్రమంత్రి పీయూష్ గోయల్



పటాన్ చేరు, ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి): జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిజెపి బలపరిచిన అభ్యర్థి బి.బి. పాటిల్ ని భారీ మెజార్టీ గెలిపించాలని సూచిస్తూ నామినేషన్ సందర్భంగా మాట్లాడుతూ..కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కేంద్ర మంత్రి డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో భారతి జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ పదాధికారులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణతార, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చేరులో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే..గూడెం మహిపాల్ రెడ్డి







పటాన్ చెరు: ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చేరు పట్టణంలోని శాంతి నగర్, చైతన్య నగర్, రాం మందిర్ రోడ్డు, గౌతం నగర్ తదితర కాలనీలతో పాటు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భగవాన్ ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ మార్కెట్ లోకి లంక ఎస్ఎస్ఎల్ సుపీరియర్ జీఐ వైర్ ప్రొడక్ట్స్



శేరిలింగంపల్లి ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి):అందుబాటులోకి పౌల్ట్రీ 300, ప్రీమియం 100హాట్ డిప్డ్ గాల్వనైజ్డ్ స్టీల్ వైర్స్ తొలి ఓవర్సీస్ ఆఫీస్ ను హైదరాబాద్ లో ప్రారంభించిన లంక ఎస్ఎస్ఎల్ హైదరాబాద్, ఏప్రిల్-2024 జీఐ వైర్ ఇండస్ట్రీ దిగ్గజం, శ్రీలంకకు చెందిన ప్రముఖ కంపెనీ లంక స్పెషల్ స్టీల్స్ లిమిటెడ్ ఎల్ఎస్ఎస్ ఎల్..భారతీయ మార్కెట్ లో రెండు ప్రత్యేకమైన గాల్వనైజ్ స్టీల్ వైర్లను లాంచ్ చేసింది. లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పౌల్ట్రీ 300, లంక స్పెషల్ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రీమియం 100 పేర్లతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. పౌల్ట్రీ రంగంలో విని యోగించేందుకు ఈ హైక్వాలిటీ ఉత్పత్తులు ఎంతగానో ఉ పయోగపడతాయి. ఇండియన్ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఎల్ఎస్ఎస్ఎల్ ఈ ప్రొడక్ట్స్ ను రూపొందించింది. హైదరాబాద్ లోని రాడిసన్ హైటెక్ సిటీ హెరిటల్ లో ఈ కార్యక్రమం జరిగింది. వీటితో పాటుగా లంక ఎస్ఎస్ఎల్ తన తొలి ఓవర్సీస్ ఆఫీస్ ను హైదరాబాద్ లో ప్రారంభించింది. గచ్చిబౌలిలో దీన్ని ఏర్పాటు చేశారు.

# వ్యాధి నివారణకు వ్యాక్సిన్లు

## అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య సిబ్బంది



ఖానాపూర్ 24(తరణం బ్యూరో ) అప్పుడే పుట్టిన పిల్లల నుండీ 5 సంవత్సరాల పిల్లల వరకుఎలాంటి వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్లు వేస్తున్నట్లు ఖానాపూర్ ఏఎన్ఎం ఉమా తెలిపారు రొటీన్ గా జరిగే ప్రక్రియలో భాగంగానే బర్కత్పుర అంగన్వాడి సెంటర్ లో బుధవారం వ్యాక్సిన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి ఆశ వర్కర్ సుప్రియ పాల్గొన్నారు పట్టణంలోని పలు వీధులకు చెందిన చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేశారు ఈ సందర్భంగా బాలింతలకు గర్భవతులకు ఆరోగ్యపరంగా పలు సూచనలను చేశారు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని బాలింతల కు గర్భిణులకు సూచించారు వారితో పాటు పిల్లలకు టీకాలు వేయించుకున్నారు ఈ కార్యక్రమం ప్రతి నెల నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని సుజాత తప్పకుండా అందరు సద్వినియోగం చేసుకోవాలని ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు ఉమా వరలక్ష్మి లు తెలిపారు

# పర్యావరణాన్ని పరిరక్షించాలి, ర్యాలీ నిర్వహిస్తున్న.. సంస్కృతి స్కూల్ విద్యార్థులు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం వాతావరణ సమతుల్యం దెబ్బ తింటోందని, పరిరక్షించాల్సిన అవసరం ఉందని కొండపూర్ సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ పేర్కొన్నారు. నీరు, విద్యుత్తు పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ ను నిషేధించాలనే అంశాలపై విద్యార్థులతో లక్ష్మణ్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేత బట్టి కొండాపూర్, రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, హఫీజ్ పెట్ కాలనీ లలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వాతావరణంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని థర్మల్ పవర్, కార్బోహైడ్రేట్స్, ఏసీలు, ఓవెన్లు, రిఫ్రిజిరేటర్ల వాడకం అధికం కావడంతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలో మట్టి పరిమళాలు లేవని ఒకప్పుడు వర్షం పడితే భూమి నుంచి కమ్మని వాసన వచ్చేదని కానీ నేడు ఎరువులు, క్రిమి సంహారక మందుల వాసన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్ల సమావేశం.



ఖానాపూర్ ఏప్రిల్ 24(తరణం బ్యూరో ) ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు దోనికేనా దయానంద్ తెలిపారు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్మండల జనరల్ సెక్రెటరీ సబీర్ పాషా,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,తోట సత్యం, కౌన్సిలర్ లు అమనుల్ల ఖాన్, జన్నారపు శంకర్,పరిమి సురేష్,జహీర్ హైమద్, గంగ నర్సయ్య , నేరేళ్ళ, మదిరే, సత్యనారాయణలు ,సచిన్, సలీం ఖాన్,ఖాజా, మీర్జా బేగ్,సుర్జపూర్ ఎంపీటీసీ శంకర్, గ్రామ అధ్యక్షులు గాజులశ్రీనివాస్ , లక్ష్మిపతిగౌడ్, మదేరాసత్యనారయణ,అస్పిఫ్, శేషాద్రి,మహేష్ సోన్న,రమేష్,బిక్కు నాయక్ ,నరేష్,రామచందర్, ద్యవతి రాజేశ్వర్, రాజేశ్వర్,మేస శ్రీను,మహిళా నాయకురాలు శారద కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం



ఖానాపూర్ ఏప్రిల్ 24(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలో ని శాంతి నగర్ కు చెందిన ఎనగందుల శ్రీనివాస్ అనారోగ్యంతోఇటీవల మృతి చెందారు , అతని కుటుంబానికి స్థానిక భారతీ భారత విద్యాలయం కు చెందిన. పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. అతని కుటుంబం ఆర్థిక పరిస్థితి పై పత్రికలో కథనం వచ్చింది. దీనికి స్పందించిన భారతి భారత విద్యాలయం 1998 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అతని కుటుంబ సభ్యులను కలిసి 10వేలను బుధవారం అందించారు. ఆ కుటుంబానికి భవిష్యత్తు లో కూడా అండగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ రై స్, ప్రశాంత్ రెడ్డి, చంద్ర శే ఖ ర్ లు ఉన్నారు

# అశ్వవాహనంపై కోదండ రాముడు



ఒంటిమిట్ట ఏప్రిల్ 24 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన బుధవారం రాత్రి స్వామివారు అశ్వ వాహనంపై భక్తులను కటాక్షించారు. స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకొన్నారు. శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి విద్య సంస్థలు ఇంటర్ లో అద్భుత ఫలితాలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం బుధవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్ ఫలితాలలో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి తల్లితండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహము వలన ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల ప్రతినిధులు తెలిపారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి విభాగంలో కోర్స్ ఈ సీరియల్ నెంబర్ హాల్ టికెట్ స్టూడెంట్ మార్క్స్2459139706 కే.ప్రజ్వలిత రెడ్డి.468 జనీయర్ ఎంపిసి.2458126419 డి.మోనాల్468, జూనియర్ ఎంపిసి.2458189748 బి.రుత్విక్468, జూనియర్ ఎంపిసి.2459133303 ఏ.వైశాలి438.జూనియర్ ఎంపిసి.2459124426 సి.వినయ్ కుమార్ 438. జూనియర్ ఎంపిసి.2458145320 జి.శ్రావ్యా495, జూనియర్ ఎంపిసి.2458159568 టి.స్పందన493, జూనియర్ సీఈసీఅ పైన ఎంతోమంది విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు.సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి విభాగంలోకోర్సు ఈ2458266578 వి.తేజస్విని992, సీనియర్ బైబిసి.2458224212 పి.హన్సిక991 సీనియర్ ఎంపిసి2458239133 బి.శివాని982 సీనియర్ ఎమ్ఈసీ2458222677 వి.కరోలిన్979 సీనియర్ సీఈసీఅపైన ఎంతోమంది విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళిక వలన ఈ ఫలితాలు కేవలం కొంతమంది విద్యార్థులకు పరిమితం కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల



డైరెక్టర్ ఏ.సంతోష్ రెడ్డి, డిజిఎం. బి.భగవాన్ రెడ్డి, అకాడమిక్ డీన్ కె.శ్రీనివాస్, జోనల్ ఇన్చార్జులు, ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడం ఎంతో అదృష్టం

### -మత గురువు మౌలానా సయ్యద్ నిజాముద్దీన్ బుఖారి




కడప ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)కడప నగరంలోని ట్రంక్ రోడ్ లో తయిబ్ ఉమ్రా టూర్స్ నిర్వాహకులు మత గురువు మౌలానా సయ్యద్ నిజాముద్దీన్ బుఖారి ఆధ్వర్యంలో పవిత్రమైన ఉమ్రా యాత్రకు ముస్లిం సోదరులు బయలుదేరారు. ఈ సందర్భంగా మతగురువు మౌలానా సయ్యద్ నిజాముద్దీన్ బుఖారి మాట్లాడుతూ పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడం ఎంతో అదృష్టం కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్క ముస్లిం పై పవిత్రమైన హజ్ మరియు ఉమ్రా యాత్ర చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచ శాంతి, ప్రజల క్షేమాల కొరకు ప్రత్యేకముగా ప్రార్థించాలని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్రా యాత్రికులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్




నిర్మల్ ఏప్రిల్ 24 (తరణం బ్యూరో )అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ప్రాంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలనీ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టనున్న పనులపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో భాగంగా జిల్లాలోని 672 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్, త్రాగునీటి సౌకర్యాల కల్పన, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, స్లాబ్ ల మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, సౌర ఫలకాల ఏర్పాటు, ఇతర మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు తాగునీటికి సంబంధించి రెండు ట్యాప్ ల ద్వారా ఫిల్టర్ నీటిని అందించాలని అన్నారు. నీటి అవసరాల కోసం అన్ని పాఠశాలల్లో మిషన్ భగీరథ కనెక్షన్లు తీసుకోవాలని, అవసరమైన పాఠశాలల్లో బోర్లు వేయించాలని సూచించారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతి గదుల్లో



బోర్డు పైన, కిటికీల దగ్గర ట్యూబ్ లైట్లు అమర్చాలని, రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. వరండాలో ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటుతో పాటు పాఠశాల నేమ్ బోర్డు వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిధులు వృధా చేయకుండా అవసరమగు పనులు మాత్రమే చేయాలని ఆదేశించారు. కిటికీలు, తలుపులు మరమ్మత్తులు ఉంటె చేపట్టాలని పనుల్లో నాణ్యమైన సామాగ్రిని ఉపయోగించాలని సూచించారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పనులు ప్రారంభించడానికి ముందు, పనులు పూర్తి అయిన తరవాత ఫొటోలతో కూడిన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు 25 శాతం నిధులు కేటాయించామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లను ఈజీఎస్ కింద చేపట్టాలని సూచించారు. జిల్లాలోని కెజీవీబీ లు, టీఎస్ డబ్ల్యు ఆర్ జె సి పాఠశాలలలోను పనులను చేపట్టాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నీ మండల స్థాయి అధికారులంతా సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీవో విజయ లక్ష్మి, డీఈఓ రవీందర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు శంకరయ్య, అశోక్ కుమార్, ఎం పి డిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్ల పై వైసీపీ, టిడిపి లు వైఖరిని తెలపాలి

### ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి .

కడప, ఏప్రిల్ 24(తరణంవిలేకరి)ముస్లిం రిజర్వేషన్లపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి డిమాండ్ చేశారు. బుధవారం కడపలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 21 రాష్ట్రాల్లో 102 స్థానాలకు జరిగిన తొలి దశ ఎన్నికలకు ముందు మైనార్టీ ఓట్లపై కమలం పార్టీకన్నేసిందన్నారు.మోదీ భాయి జాన్, స్నేహ యాత్ర వంటి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి ముస్లింలు క్రైస్తవులను తమ మాటల గారడి ద్వారా చేరువుదామని ప్రయత్నించిందన్నారు. తొలి దశ ఎన్నికల్లో బిజెపికి అనుకూల ఫలితాలు రాకపోవచ్చని సమాచారం ఉండటంతో తన అసలు రంగును బయట పెడుతూ ప్రధాని మోడీ ముస్లిం వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తూ ఎన్నికల ప్రచారాన్ని దేశవ్యాప్తంగా చేస్తున్నారన్నారు.తొలుత రాజస్థాన్లో కాంగ్రెస్ గెలిస్తే మీ సంపదను ముస్లింలకు పంచేస్తారని చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజలు పట్టించుకోలేదన్నారు.దీంతో దేశ ప్రధాని స్థాయిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2007 నుండి సుప్రీంకోర్టు “స్టే”తో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్ల పై మాట్లాడటం తగదన్నారు.వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు ఎటువంటి నష్టం జరగకుండ పై వర్గాలకు రిజర్వేషన్లు అమలు అవుతూ మిగిలిన 4 శాతం రిజర్వేషన్లను మాత్రమే ముస్లింలకు అప్పటి సీఎం వైయస్సార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. మరిముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఉన్న



టిడిపి, వైసిపి దీనిపై తమ వైఖరి తెలపాలన్నారు.ఇరు పార్టీల్లో ఉన్న ముస్లిం నాయకులు ఆ పార్టీల అధినాయకత్వాన్ని ముస్లిం రిజర్వేషన్లపై స్పష్టం చేయవలసిందిగా కోరి దీనిపై స్పష్టమైన ప్రకటన చేయించాలన్నారు.అలా కాని పక్షంలో భావితరాల కు నష్టం జరిగితే అందుకు బాధ్యులు కావాల్సి ఉంటుందని తెలిపారు

# అంజాద్ భాష నామినేషన్



కడప ఏప్రిల్ 24 (తరణం బ్యూరో) వైసీపీ శ్రేణుల ఘన స్వాగతంతో అట్టహాసంగా ర్యాలీగా వెళ్లి ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అమ్జార్ భాష బుధవారం రోజున కడప అసెంబ్లీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు .కడప అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కి నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో కడప కోఆర్డినేటర్ కె సురేష్ బాబు మాజీ మున్సిపల్ చైర్మన్ హరింద్రనాథ్ టిటిడి బోర్డు మెంబర్ మా షీమ బాబు సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ లు పాల్గొన్నారు అనంతరం మీడియాతో అంజాద్ భాష మాట్లాడుతూ మరొక్కసారి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజన్ కోఆర్డినేటర్ కె సురేష్ శాసనసభ్యులు ఎం రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జె.ఎస్.ఓ.ఎస్. ఆర్గనైజేషన్ లో నిత్యవసర సరుకులు పంపిణీ

### -సమారిటన్ ఛారిటబుల్ ట్రస్ట్.

కడప, చిన్న చౌక్,ఏప్రిల్ -24-(తరణం విలేఖరి)-స్థానిక కడప ప్రకాష్ నగర్ లోని జె.ఎస్.ఓ.ఎస్. ఆర్గనైజేషన్ లో నిత్యవసర సరుకులు కొరతఉందని సమారిటన్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు భరత్ కు ఫోన్ రాగా ఆయన స్పందించి జె.ఎస్.ఓ.ఎస్ ఆర్గనైజేషన్ లో వారికి పదివేలరూపాయల విలువగల నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు భరత్ మాట్లాడుతూ సమాజసేవ చేయడానికి ఎల్లవేళలా ముందుండాలని, మనం వేల రూపాయలతో, వందల రూపాయలతో సేవ చేయలేకపోయినా కనీసం మనవంతు సహాయంగా సమాజానికి ఏదో ఒకరకంగా సేవచేయాలని, అలా చేసిననాడే సమాజాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగమైనందుకు తనకెంతో ఆనందంగా ఉందని జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవసమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయిన అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థసభ్యులు జె.ఎస్.ఓ.ఎస్



ఆర్గనైజేషన్ లో ఉన్న 70 మంది పిల్లలు పాల్గొన్నారు.

25.04_Thur-Tharanam 1-8.qxd 4/24/2024 9:06 PM Page 7



# ఇండియా కూటమి లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం జోరుగా ప్రచారం.

## ఎమ్మెల్యే అభ్యర్థి తో కలసి ప్రచారం సాగించిన షేక్ రెడ్డి సాహెబ్ మరియు సీపీఐ మురళి.

మదనపల్లి ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ని గెలిపించడం కోసం పట్టణం లో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు మురళి లు అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి విజయం కోసం ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికి వెళ్ళి ఓటర్లు ను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా షేక్ రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం అంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాష్ట్రాన్ని అప్పుల నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హొదా తో పాటు విభజన చట్టం లోని అన్ని అంశాలు పూర్తి చేస్తుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. సీపీఐ మురళి మాట్లాడుతూ గతం లో అధికారం లో ఉన్న వైకాపా చేసింది ఏమి లేదన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించు కోవాలన్నారు. ఈ





కార్యక్రమం లో ఇండియా కూటమి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేత శ్రీకాంత్ మాటలు సిగ్గుచేటు

## బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు

వేంపల్లె ఏప్రిల్ 24 (తరణం విలేకరి)బ్రాహ్మణులకు టిడిపి ప్రభుత్వం ఏమి చేయలేదని వైసీపీ నాయకుడు జ్వాలాపురం శ్రీకాంత్ మాట్లాడడం సిగ్గుచేటని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రావు అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణులకు గుర్తించి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదే అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు తర్వాత ఆర్థికంగా బ్రాహ్మణులు ఎదిగేందుకు వివిధ పథకాల ద్వారా బ్రాహ్మణులకు లబ్ది చేకూరిన విషయం మరిచి పోవడం దారుణం అన్నారు. గతంలో కార్పోరేషన్ ఏర్పాటు తర్వాత తమరు చంద్ర బాబు వద్దకు వెళ్లి పదవుల కోసం ప్రయత్నం చేయలేదా అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ పరిస్థితి ఏమిటో బ్రాహ్మణులకు అందరికీ తెలుసు అన్నారు. కార్పోరేషన్ ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతున్నారో శ్రీకాంత్ వివరిస్తే బాగుంటుందని చెప్పారు. 2014 నుండి 2019 వరకు బ్రాహ్మణులకు జరిగిన లబ్ది ఎక్కువ అన్నారు. 2019 నుండి 2024 వరకు జరిగి లబ్ది ఎంతో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీలకు ఓట్లు అడగడం అభ్యంతరం లేదని అయితే బ్రాహ్మణులను చంద్ర బాబు విస్మరించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రకటనలు మానుకోవాలని సూచించారు. చేసిన మేలును బ్రాహ్మణులకు తెలిపి ఓట్లు అడగాలని చెప్పారు. జరిగిన మేలును కించపరిచి ఓట్లు అడగడం సరికాదని చెప్పారు. బ్రాహ్మణులకు ఎవరి పాలనలో మేలు జరిగిందో అందరికి తెలుసు అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రకటనలను శ్రీకాంత్ మానుకోవాలని హితవు పలికారు.

# నిస్సార్ అహమ్మద్ నామినేషన్ కు భారీగా హాజరైన చేనేత కార్మికులు.

మదనపల్లె ఏప్రిల్ 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి నియోజకవర్గం వైకాపా అభ్యర్థి నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మూడో వార్డుకు చెందిన వైకాపా చేనేత విభాగం నాయకులు పురం సహదేవ అధ్యక్షతన వందలాదిగా చేనేత కార్మికులు హాజరయ్యారు. ఇందులో భాగంగా 3వ వార్డు నుండి భారీ ర్యాలీగా చిత్తూరు బస్టాండ్ వాల్మీకి కూడలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పురం సహదేవ మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా చేనేత రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చి చేనేత కార్మికులకు అండగా నిలిచారన్నారు. ముఖ్యంగా నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేలు నేరుగా చేనేత కార్మికుల ఖాతాల్లో వేసి ఆదుకున్నారని కొనియాడారు. ఇంత గొప్ప పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం చేనేత కార్మికులు చిత్తశుద్ధితో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆదిరెడ్డి,



నరసింహులు, గంగుల రెడ్డి,ఉత్తన్న లు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

రాజంపేట.ఏప్రిల్. 24(తరణం ప్రతినిధి ) రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ది సుగవాసి బాలసుబ్రమణ్యం బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి మోహన్ రావు కి అందజేశారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజక వర్గంనుండి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు విరివిగా తరలివచ్చారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారులు ఎంతో నిష్పక్షపాతంగా వ్యవహరించారని అధికారులకు అభినందనలు తెలిపారు. అభ్యర్థిగా రాజంపేటలో అత్యధిక మెజార్టీతో గెలవడం జరుగుతుందన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీగా వచ్చారు. అభిమానులు నాయకులు సుగువాసిని ఎత్తుకొని తెలుగుదేశం జిందాబాద్ సుభవాసి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలీ సుబ్బారెడ్డి, సింగంశెట్టి నరేంద్ర, వేమన సతీష్ మల్లెల శ్రీవాణి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కాళీయమర్దనాలంకారంలో శ్రీకోదండరామస్వామి కటాక్షం

ఒంటిమిట్ట ఏప్రిల్ 24 తరణం విలేఖరిఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన బుధవారం ఉదయం కాళీయమర్దనాలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ భక్తులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన జనసేన నేత అతి కారి కృష్ణ



సిద్ధవటం ఏప్రిల్24(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండల కేంద్రమైన సిద్ధవటం దిగువ పేట, ఆకుల వీధిలో జరిగిన వివాహ వేడుకల్లో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణనూతన దంపతులు, హేమ వర్ధన్, శాంతి వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ వేడుకల్లో భాగంగా నూతన దంపతులను కొత్త జీవితాలతో సిరి సంపదలతో నిండు నూరేళ్లు భగవంతుని ఆశీర్వాదంతో ఉండాలని కోరుకుంటున్నారని గురువారం రాజంపేటకు ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ రాబోతున్నారని ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రతి ఒక్కరూ హాజరు హాజరుకావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య ఉప సర్పంచ్ ప్రతినిధి హేదాయత్ ఉమ్మడి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# విశాఖ-చెన్నై ఎగ్మోర్-విశాఖ స్పెషల్ రైళ్లు




(విశాఖపట్నం.ఏప్రియల్24, తరణం ప్రతినిధి)వేసవి నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విశాఖ-చెన్నై ఎగ్మోర్-విశాఖ వీక్లీ స్పెషల్ రైళ్లను నడుపుతున్నట్లు వాల్తేర్ రైల్వే అధికారులు తెలిపారు,ఈనెల 27 నుంచి జూన్ 29 వరకు ప్రతి శనివారం విశాఖ నుంచి ఈ రైలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.అలాగే తిరుగు ప్రయాణంలో ఈనెల 28 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆదివారం చెన్నై ఎగ్మోర్ నుంచి విశాఖకు నడుపుతున్నట్లు తెలిపారు.గుంటూరు-రాయగడ ఎక్స్ ప్రెస్ రద్దువిజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఆధునీకరణ పనులు కారణంగా విశాఖ నుంచి,విశాఖ మీదుగా ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేశారు. గుంటూరు-రాయగడ ఎక్స్ ప్రెస్ ను మే 27 వరకు, కాకినాడ-విశాఖ-కాకినాడ ఎక్స్ ప్రెస్ మే 26 వరకు రద్దు చేసినట్లు వాల్తేర్ రైల్వే డివిజన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే మరికొన్ని రైళ్లను దారి మళ్లించినట్లు పేర్కొన్నారు.

# గిరి ప్రదక్షిణలో చిన్మయ మిషన్ అధ్యక్షులు శ్రీ తురియానంద స్వామి



కమలాపురం, ఏప్రిల్ 24 (తరణం విలేఖరి)వల్లూరు మం, పుష్పగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లలితా పంచాయతన దేవాలయం మరియు చిన్మయమిషన్ అధ్యక్షులు శ్రీ తురియానంద స్వామి విచ్చేశారు. భక్తులు స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. గిరిప్రదక్షిణలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. నిర్వాహ కులు దారి పొడవునా మంచినీరు మజ్జిగ అన్న ప్రసాదం వితరణ చేశారు .ఈ కార్యక్రమం లో శ్రీపుష్పగిరి తీర్థక్షేత్ర ధర్మపరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు భారవి మరియు సమితి సభ్యులు సునీల్ ,తులసీశ్వర్ రెడ్డి,రిటైర్డ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు భాస్కర వరప్రసాద్,బాలకృష్ణ అంజి,ఉదయ్ కుమార్, బసిరెడ్డి ,ఎస్ కే ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేదాస్ విద్యార్థుల ప్రభంజనం

కమలాపురం, ఏప్రిల్ 24. (తరణం విలేకరి)ఎస్.ఎస్.సి.ఫలితాలలో వేదాస్ విద్యార్థులుపరీక్షకు హాజరైన 99 మంది విద్యార్థులలో 73మందికి 500కు పైగా మార్కులుసాధించగా,అత్యధికముగా అయేషా 581 మార్కులు సాధించింది,100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాలప్రిన్సిపాల్ ధీరజ్ , వైస్ చైర్మన్ దిలీప్ కుమార్ రెడ్డి లు అభినందించారు.

# రాయచోటి లో ఎన్డిఎ కూటమి అభ్యర్థుల నామినేషన్ సందడి...

**రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందచేత...**
**నామినేషన్ అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా ముందుకు సాగిన కూటమి అభ్యర్థులు...**
**లంబాడీల నృత్యాలు, కోలాటాలు, డప్పులు, బానసంచాలతో కోలాహలంగా మారిన రాయచోటి పట్టణం.**
**కాషాయం, పసుపు మాయంగా మారిన రాయచోటి పురవీదులు...**
**జై రాముడు, జై టిడిపి, జై బిజెపి నినాదాలతో ముందుకు సాగిన కూటమి కార్యకర్తలు...**
**తమపై అభిమానంతో స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పాదాభివందనం...**





అభిమానులు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి ,రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లిఅన్నమయ్యఎప్రిల్ 24 (తరణం బ్యూరో)జరిగిన నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి తమపై అభిమానంతో స్వచ్ఛంగా తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల నామినేషన్తో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. మొదట కూటమి అభ్యర్థులు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పతాలను అందజేశారు అనంతరం చెక్పోస్ట్ శివాలయం వద్దనుండి జగదాంబ సెంటర్, బస్టాండ్ రోడ్, నేతాజీ కూడలి మీదుగా ఎస్ ఎన్ కాలనీ లోని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లంబాడీల నృత్యాలు,కోలాటాలు, డప్పులు, బానసంచాలతో మారిన పట్టణ వాతావరణం కోలాహలంగా మారింది. పట్టణ పురవీధులన్నీ కాషాయం పసుపుమయంగా మారాయి. జై రాముడు, జై టిడిపి, జై బిజెపి నినాదాలతో కూటమి కార్యకర్తలు ముందుకు సాగారు.అభిమానులు, ఆత్మీయులు,ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి నాయకులు ముందుకు సాగారు.నేడు తాను చేపట్టిన నామినేషన్ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గ%శీ%లో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి నేతలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. వచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే తాను 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందుతున్నట్లు తెలుస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. వైసిపి అరాచక పాలన నుండి సామాన్య ప్రజలకు విముక్తిని కలిగింప చేస్తామని మండిపల్లి హామీ ఇచ్చారు. తనకు ముస్లిం మైనార్టీలు, బడుగు, బలహీన వర్గాల అండ ఉందన్నారు. తన నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రతి ఒక్కరికి రాంప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలుప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ తేదీ మార్పు

కడప, ఏప్రిల్ 24 (తరణం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారంగా “జాతీయ లోక్ అదాలత్ షెడ్యూల్ 2024 మే 11వ తేదీన (రెండవ శనివారం) జరగవలసి ఉండగా ఎన్నికలు మరియు వేసవి సెలవుల కారణంగా 2024 జూన్ 29 వ తేదీకి (ఐదవ శనివారం) వాయిదా పడినది అని కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అట్టహాసంగా దామచర్ల జనార్దన్ నామినేషన్...



ఒంగోలు ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన మరియు బీజేపీ ఉమ్మ0డి అసెంబ్లి అభ్యర్థిగా దామచర్ల జనార్దన్ రావు నామినేషన్ వేశారు. ఒంగోలు ఆర్.డి.ఓ కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారి గారి వద్ద నామినేషన్ దాఖలు చేశారు.ఈసందర్భంగా నియోజకవర్గ నుంచి పార్టి శ్రేణులు,కార్యకర్తలు భారిగా తరలి వచ్చారు. దామచర్ల జనార్దన్ నామినేషన్ సందర్భంగా ఒంగోలు నగరంలో లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, దామచర్ల సత్య,బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# అధినేత చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యం

**రాజంపేటలో కూటమి అభ్యర్థి సుగువాసి గెలుపే లక్ష్యం**
**ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ నేతలు**

రాజంపేట. ఏప్రిల్. 24 (తరణం ప్రతినిధి) టిడిపి అధినేత చంద్రబాబు నిర్ణయమే శిరోధర్యమని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాళ్లపాక బ్రిక్స్ వద్ద బత్యాల చెంగల్ రాయుడు ఆదేశాల మేరకు టిడిపి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, అబ్జర్వర్ దుర్గాప్రసాద్, టిడిపి యువ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం బత్యాలకు పని చేయడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో అధినేత చంద్రబాబు నాయుడు కూటమిలో భాగంగా రాయచోటి కేంద్రానికి చెందిన సుగ వాసి బాలసుబ్రమణ్యం ను ఎంపిక చేశారు అన్నారు. కొంతవరకు అసంతృప్తులు

ఉన్నప్పటికీ అధినేత నిర్ణయం ప్రకారం సుగవాసి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాజంపేట అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అందరినీ కలుపుకొని మే 13న జరగనున్న ఎన్నికల్లో కూటమి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. చిన్న చిన్న లోటుపాట్లను సరి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడి మడకల







కుమార్, అనసూయమ్మ, డివిఎస్ రాజు, కరుణాకర్ రాజు, పట్టణ అధ్యక్షులు డి ఆర్ ఎల్ సుబ్రహ్మణ్యం నాయుడు, మైనార్టీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి గగ్గుటూరి హుమాయున్, ఆనంద్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలపై ప్రత్యేకంగా నిఘా

**-జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్ర నాయక్**





రాయచోటి, ఏప్రిల్ 24 (తరణం బ్యూరో)ప్రభుత్వ మద్యం దుకాణాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ ఆదేశాల మేరకు బుధవారం రాయచోటి పట్టణం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సంభందిత రిజిస్టర్ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపో తోపాటు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీ లలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ -ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ టీం సభ్యులు సుధాకర్,విజయ్ , రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాధవిరెడ్డి నామినేషన్

**-తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు**
**-జన జాతర మధ్య ర్యాలీ**





కడప ఏప్రిల్ 24(తరణం విలేఖరి) కడప అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా రెడ్డప్ప గారి మాధవి రెడ్డి బుధవారం అట్టహాసంగా తన నామినేషన్ ను దాఖలు చేశారు. బుధవారం ఉదయం 8 గంటలకు తననివాస గృహం నుంచి టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి తో కలిసి అశేషంగా తరలివచ్చిన నాయకులు, కార్యక ర్తలతో నగరంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీ సంధ్యా సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఏడు రోడ్ల కూడలి వరకు చేరుకు న్నారు. అక్కడి నుంచి ఆర్డీవో కార్యాల యానికి చేరుకొని 11:04 నిమిషాలకు తన కుమార్తె మిత్రపక్షల నాయకులతో కలిసిఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామి నేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ అధికారం లోకివచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ 1500లు అందుతాయని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు . వైసీపీ ని నమ్మి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు . మహాశక్తితల్లికి వందనం ద్వారా సంవత్సరానికి . 15000 రూపాయలు ఇస్తామని రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు . సంక్షేమ పథకాల ద్వారా ఏడాదికి లక్ష ఇరవై రెండు వేల రూపాయలు అందుతాయని ఆమె ప్రజలకు వివరించారు. టిడిపి మైనార్టీ నాయకులు అమీర్ బాబు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వుత్తా వెంకటసుబ్బారెడ్డి, అప్సర్ ఖాన్ పాలంపల్లి సుబ్బారెడ్డి, యువ రాజ. ఒకటో డివిజన్ ఇంచార్జ్ అంజి టిడిపి మీడియా ఇంచార్జ్ జనార్ధన బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి జనసేన నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. భారీ జన సందోహం మధ్య రెడ్డప్ప గారి మాధవి రెడ్డి నామినేషన్ వేయడానికి ప్రజలు ఆసక్తిగా చర్చించుకోవడం విశేషం. మొట్టమొదటిసారిగా మహిళా అభ్యర్థి కడప నియోజవర్గానికి పోటీ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. అందులో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయడం ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మద్దతుగా నిలవడం విశేషంగా చెప్పవచ్చు , జనం వచ్చిన విధానం చూసి కచ్చితంగా తెలుగుదేశం మాధవి రెడ్డి విజయం సాధిస్తారని ప్రజలు అంటున్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.